1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

సోమవారం | డిసెంబర్ 11, 2023 | www.navatelangana.com

తెలంగాణ బీసీ ప్రజా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు నియామకం



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ అధ్వర్యంలో ఆదివారం ధర్మారం లోని ఆయన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట నియోజక వర్గం పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామానికి చెందిన కుడికాల వెంకటేశ్వర్లు ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు విలేకరులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ ల సంక్షేమం కోసం కృషి చేస్తానని చెప్పారు. నా నియామకానికి సహకరించిన బీసీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు రావుల యాదగిరి, చింతం రాజు, అంకం సత్యం, రమణ, రాజు, కిరణ్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

మార్పు అంటే దౌర్జన్యం కాదు



నవతెలంగాణ-గీసుకొండ

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణ సందర్భంగా బీఆర్ఎస్ ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో కోట ప్రమోద్ స్పందిస్తూ మార్పు పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయకుండా ఇలా దొంగల్లా శిలాఫలకాలను పలగొట్టడం కాంగ్రెస్ నీతిమాలిన తనానికి నిదర్శనం అని, మళ్లీ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడితే తగిన గుణపాఠం చెప్తామన్నారు. అభివృద్ధిలో పోటీపడి ప్రజలకు సేవలు చేసేది పోయి ఇలా శిలాఫలకాలు ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ప్రజలే అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారన్నారు. మళ్లీ గీసుకొండలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ప్రశాంతత కరువ అయ్యే రోజులు వచ్చాయన్నారు.



రైతులను మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు ఆగ్రో ఏజెన్సీ తో కుమ్మక్కై కోట్ల రూపాయల అవినీతి చేశారని తేటతెల్లమైందని, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేకమైన ఫేక్ వెబ్‌సైట్‌ను సష్టించి కమిషన్లకు కక్కుర్తి పడి జీవో నెంబర్ 346 తేదీ:20-7-2023 అనుసరించి, ఎల్ ఆర్ నెంబర్ 59 6975 తేదీ 25-7- 2023 నాడు అగ్రికల్చర్ కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్ కు తప్పుడు లేఖలను సష్టించి నర్సంపేట వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టు క్రింద 75 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని, రైతులు 50 శాతం సబ్సిడీ కింద వ్యవసాయ పరికరాలు కొనుగోళ్లు చేసుకోవచ్చుని రైతులను మోసపూరిత ప్రకటనలు చేసి కలెక్టర్ కు తప్పుడు లేఖలు సష్టించి గత ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ కోట్ల రూపాయలు అవినీతి సొమ్ము ను దండుకున్నారన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పైలెట్ ప్రాజెక్టుపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి గత ప్రభుత్వాన్ని, రైతులను మోసం చేసి కోట్ల రూపాయలు దోచుకున్న మాజీ ఎమ్మెల్యే పై, సంబంధిత ఏడీఏ శ్రీనివాసరావు పై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధ్యత జిల్లా కలెక్టర్ పై ఉన్నదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాధావత్ విజేందర్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల నాయకులు తొగరు చెన్నారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య, సర్పంచ్‌లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్ ఖాన్, బొంత శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, పోలేపల్లి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



నేడు మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు సచివాలయంలో కార్యాలయాలను కేటాయించారు. మంత్రి కొండా సురేఖ సోమవారం సచివాలయంలోని 4వ అంతస్తులోని తన కార్యాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈమేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రికి 4వ అంతస్తులో కార్యాలయానికిగాను 10, 11, 12 గదులను కేటాయించారు.



మొదటి అంతస్తులో మంత్రి సీతక్కకు..

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి సీతక్కకు సచివాలయంలో మొదటి అంతస్తులో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. 27, 28, 29 గదులను మంత్రికి కేటాయించారు.



పచ్చదనం పెంచేందుకు కలిసికట్టుగా పనిచేస్తాం: మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా నేడు ఉదయం 10 గంటలకు (సోమ వారం, డిసెంబర్ 11న) కొండా సురేఖ బాధ్యతలు చేపట్టనున్నారు. సచివాలయం నాలుగో అంత స్తులో ఉన్న కార్యాలయంలో (రూమ్ నెంబర్ 410) పూజలు చేసి బాధ్యతలు స్వీకరిస్తారు. అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎండోబ్రియాల్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు మంత్రిని ఆమె నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం లో పర్యావరణం, అడవుల రక్షణకు, పచ్చదనం మరింతగా పెంచేందుకు కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వెల్ల డించారు. అంతకుముందు దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఇతర అధికారులు, పండితులు మంత్రి దంపతులను కలిసి ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు.

ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశాన్ని త్వరితగతిన పరిష్కారం చేయాలి

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారం చేపట్టడం శుభపరిణామమని ఇకనైనా ముదిరాజ్‌ల రిజర్వేషన్ ప్రక్రియను సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరించాలని మెపా వరంగల్ జిల్లా అధ్యక్షులు కలకొండ అభినాష్ ముదిరాజ్ అన్నారు. మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) వరంగల్ జిల్లా అధ్యక్షులు కలకొండ అభినాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజుల రిజర్వేషన్‌పై శివనగర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పెద్దలకు అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ తూర్పు శాసన సభ్యురాలు కొండ సురేఖ, ములుగు శాసన సభ్యురాలు సీతక్కలకు మంత్రి పదవులు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలన్నారు. గెలిచిన అన్ని పార్టీల ఎమ్మెల్యే లకు (మెపా) ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా పక్షాన శుభాకాంక్షలు తెలుపుతూన్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో పెట్టిన ముదిరాజ్‌ల రిజర్వేషన్ అంశం బీసీ-డి నుండి బీసీ-ఎను త్వరితగతిన పరిష్కారం చేయాలని, అదేవిధంగా ముదిరాజ్‌లకు సొసైటీ సభ్యత్వాలు, మార్కెటింగ్ సభ్యత్వాలు, ప్రత్యేక కార్పొరేషన్, సబ్సిడీలు కేటాయించాలని, అదేవిధంగా ముదిరాజ్‌ల 60 లక్షల ప్రతినిధిగా గెలిచిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి ఏదైనా మంత్రి పదవి కాని, సముచితం స్థానం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మెపా ఉపాధ్యక్షులు బయ్య శ్రీకాంత్ ముదిరాజ్, ప్రభాకర్ ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి జెర్ర సునీల్ ముదిరాజ్, బాలబోయిన కష్ణ కాంత్ ముదిరాజ్, రెడ్డి కృష్ణ ముదిరాజ్, రెడ్డి నాగరాజు ముదిరాజ్ , సంగరబోయిన రాజు, జటాబోయిన కిషోర్ ముదిరాజ్, లక్క శ్రీకాంత్ ముదిరాజ్, మొద్దు సురేందర్ ముదిరాజ్, బంగారు చిన్న ముదిరాజ్, గీకురు సతీష్ ముదిరాజ్, సిరాబోయిన రాజు ముదిరాజ్, బైరి సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఇస్లావత్ తండాలో గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని మూడు తండాలో రైతు మూడు వెంకన్న కు చెందిన ఐదు ఎకరాల గడ్డివాము ఆదివారం అగ్ని ప్రమాదానికి కాలి బూడిద అయింది. దీంతో మూగజీవాల మేతకు ఇబ్బంది ఏర్పడింది. ప్రభుత్వం ద్వారా బాధితునికి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రమేష్, స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా తన వంతుగా ఆర్థిక సహాయం అందిస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.

ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి

- **ప్రజా సంఘాల నాయకుడు పీక కిరణ్**

నవతెలంగాణ-మహాముత్తారం



అనకొండ లాంటి బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీల నుండి ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాలని ప్రజా సంఘాల నాయకులు పీకా కిరణ్ అన్నారు.ఆదివారం మహాముత్తారంలో మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీక కిరణ్ మాట్లాడుతూ.. గత పదేళ్ళ నిరంకుశ పాలనకు తెరపడిందన్నారు. గవర్నర్‌ను నేరుగా కలిసి రాజీనామా సమర్పించాలనే కనీస పార్లమెంటరీ సాంప్రదాయాలు కూడా పాటించకుండానే, గత పదేళ్ళ రాష్ట్ర పాలనకు అవకాశం ఇచ్చిన ప్రజలకు కతజ్ఞతలు చెప్పకుండానే, ముఖ్యమంత్రి తన ఫామ్ హౌజ్ కు వెళ్లిపోయారన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఓటు ఆయుధంతో కూల్చేశారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన డిసెంబర్ 9నాటి , తెలంగాణ ఉనికి లోకి వచ్చిన జూన్ 2 నాటి ఉత్సాహ పూరిత వాతావరణం మళ్ళీ ఇప్పుడు రాష్ట్రంలో కనపడుతున్నది అన్నారు. కానీ, బీఆర్ఎస్... ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో ఉందన్నారు. ఎలాగైనా తిరిగి అధికారంలోకి రావాలనే ఉత్సుకతతో ఉన్నారనీ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కడియం శ్రీహరి తమ పార్టీకి 39 సీట్లు ఉన్నాయని, మిత్ర పార్టీ ఎంఐఎంకు 8 సీట్లు ఉన్నాయని, బీజేపీ పార్టీకి 8 సీట్లు ఉన్నాయని వాటిని కలుపుకుంటే మొత్తం 56 సీట్లతో ఉన్నామని, త్వరలోనే తమ ప్రభుత్వం రావడం ఖాయమని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు ఆ రెండు పార్టీలు కుట్ర పన్నుతున్నాయని అన్నారు. వారిని ఎదుర్కొంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మారేపల్లి మల్లేష్ సల్లగురుకుల సంజీవ్ లింగమల్ల సడవలరావు కర్ణాటక సమ్మయ్య అక్కల బాపు వావిలాల లక్ష్మణ్ యుగంధర్ గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్వాగత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట నూతన ఎమ్మెల్యే గా కేఆర్ నాగరాజు విజయం సాధించి మొట్టమొదటి సారిగా మండలం లోని ఐనవోలు మల్లిఖార్జున స్వామి దర్శనానికి విచ్చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, మండలం లోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వర్ధన్నపేట క్యాంపు కార్యాలయం వరకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు.

తండ్రికి తల కొరివిపెట్టిన కుమార్తె



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో మానవీయ ఘటన వెలుగు చూసింది. దౌలత్ నగర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ సీనియర్ వర్కర్ బర్ల ఉప్పలయ్య ఆదివారం అనారోగ్య సమస్యతో మతి చెందారు. ఈక్రమంలో కుటుంబ సభ్యులు ఉప్పలయ్య ను పలు ఆస్పత్రులకు తీసుకెళ్లి వైద్య చికిత్సలు అందించారు. ఫలితం లేకపోవడంతో తీవ్ర అనారోగ్యంతో మతి చెందాడు. ఈ క్రమంలో అంత్య క్రియలను గ్రామంలోని స్మశాన వాటికలో నిర్వహించారు. అయితే తన కుమారుడు మూడు సంవత్సరాల క్రితం చనిపోయాడు.కొడుకులు లేకపోవడంతో కూతురు మంజుల కొడుకుగా మారి తండ్రి ఉప్పలయ్య కు తలకొరివి పెట్టింది.తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన దశ్యాన్ని చూసి గ్రామస్తులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.మతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు, బంధువులు కోరారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయితీ వర్కర్స్, బంధువులు తదితరులు ఉన్నారు.

నేడు బల్దియాలో ప్రజావాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యా లయం సమావేశ మందిరంలో సోమవారం(నేడు) ఉద యం 11 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలి పారు. కావున నగరవాసులు తమ సమస్యల పరి ష్కరానికి ఈ ప్రజావాణి ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు.

నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం(నేడు) ఉదయం 11 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లావాసులు ప్రజావాణి ని సద్వినియోగం చేసుకొని తమ సమ స్యల పరిష్కరించు కోవాలని కలెక్టర్ కోరారు.

నిద్రపోతున్న నిఘా నేత్రాలు.. పనిచేయని సీసీ కెమెరాలు



పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుల పెట్టు, తమ కళ్ళ ఎదుట చీమ చిటుక్క మన్నా పసికట్టే శక్తి వాటి సొంతం వాటి కంటి చూపుల్లోంచి ఏ ఒక్క నేరస్తుడు తప్పించుకోలేడు, పోలీసులు పెట్రోలింగ్ చేయకపోయినా అవి మాత్రం నిరంతరం పెట్రోలింగ్ చేస్తూనే ఉంటాయి. అలాంటి సీసీ కెమెరా నిర్వహణపై అధికారులు, పోలీసులు శ్రద్ధ వహించకపోవడంతో నిందితులు పోలీసులకు ఆలస్యంగా చిక్కుతున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గత మూడు సంవత్సరాలక్రితం సీసీ కెమెరాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసింది. అయితే గత కొంతకాలంగా నిర్వహణ లోపంతో అవి పని చేయడం లేదు. గ్రామంలో భారీ వాహనాలతో ప్రమాదాలకు గురవుతున్నారని, మధ్యమధ్యలో యువకులు వీరంగం సష్టిస్తూఅసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాలకు తావిస్తుందని గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- **బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**

పోతరవేని క్రాంతి డిమాండ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు.ఈ సందర్భంగా మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి చాలా సభల్లో ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిరోజే రైతులకు రైతుబంధు రూ.15 వేలు ఖాతాల్లో జమ చేస్తామని, వడ్లకు రూ.500 బోనస్ పెంచుతూ వెంటనే కొనుగోలు చేస్తామని, అసెంబ్లీ సమావేశాల మొట్టమొదటి రోజునే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి తప్పారన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచితంగా ప్రవేశపెట్టిన బస్ సౌకర్యం మహిళలకు ఉపయోగపడుతుంది కానీ, ఆ పథకం యొక్క భారాన్ని నిరుపేద ప్రజల మీద చూపించద్దన్నారు.ఇప్పటికైనా మాటలు కాకుండా చేతలు చూపించి ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని నిరూపించుకోవాలన్నారు.

పెట్టుబడి సాయం ఎప్పుడో ?



- **మండలంలో రైతులు 9730 , కౌలు రైతులు 890**
- **ఆశగా ఎదురుచూస్తున్న వైనం**

నవతెలంగాణ-మల్హర్‌రావు

యాసంగి సీజన్ పంటల సాగు ఆరంభమైన తరుణంలోనే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పెట్టుబడి సాయాన్ని పెంచి ఇస్తారాని రైతులు ఎదురు చూస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే రైతుబంధు స్థానంలో రైతు భరోసా పథకం కింద రైతులు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొంది.ఆరు గ్యారంటీలలో రైతు భరోసా కూడా కీలకమైనది కావడంతో పెట్టుబడి సాయంపై రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.అందరూ ఆశించినటు గానే అభయహస్తం ఆరు గ్యారంటీలపైన సిఎం రేవంత్ రెడ్డి తన తొలి సంతకం చేశారు. యాసంగి పెట్టుబడి సాయాన్ని గడిసిన నవంబర్ లోనే అందించడానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అంతలోనే నాటి ఆర్థికమంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసింది. పెట్టుబడి సాయం జమ చేయకపోవడానికి కారణం మీ పార్టీలే అంటూ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి..

మండలంలో...

గతంలో 9,730 మంది రైతులకు పెట్టుబడి సాయం అందింది.అప్పట్లో వీరికి రూ.7.96.65.699 కోట్లు మంజూరు చేశారు.గతంలో ఒక సీజన్లో ఎకరానికి రూ.5 వేల చొప్పున సాయం అందించేవారు.ఇప్పుడు పెట్టుబడి సాయం పెంచితే ఎకరాకు రూ.7.500 చొప్పున సాయం అందుతుంది. అంటే మండలానికి మంజూరైయ్యే నిధుల మొత్తం పెరుగుతుంది. ప్రభుత్వం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలసిందే.



మానుకోటలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం..



- **రిజర్వేషన్లు మారుతాయా...?**
- **పాత రిజర్వేషన్లు కొనసాగేనా...?**

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణరాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గం పదవీ కాలం 2024 జనవరి 31న వస్తుంది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంటుంది. 2018 లో పాలకవర్గం రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒక కాల పరిమితి, మరొక 5 సంవత్సరాలకు 2 పర్యాయములు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఓకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొన సాగుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన10 సంవత్సరాల కాలపరిమితి మరియు రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా...? లేదా అనేది రాజకీయ నాయ కుల సమాలోచన గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ఆశావాహులు ఆశతో రిజర్వేషన్ మా రుతుందా...? లేదా అని రాజకీయ నాయకులు సందిగ్ధంలో ఉన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు అవకాశం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వద్ద 224 నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి గవర్నర్ సంతకం కోసం ఫైల్ పెండింగ్లో ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ సమయం వరకు నూతన 224 గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించిన పెండింగ్ ఫైల్ పై సంతకం పెడితే మొత్తం 12,769 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ గవర్నర్ సంతకం కానీ 224 నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు గురించిన అంశం పెండింగ్లో ఉంటే పాత గ్రామపంచాయతీలు అయిన 12,769 గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2024వ సంవత్సరం ఎన్నికల సంవత్సరం గా మారుతుంది. ఎందుకనగా 2024 గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ ఖాళీ అయినా శాసనమండలి సభ్యుల ఎన్నిక పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి.

కాజీపేటలో ఎమ్మెల్యే నాయినికి ఘన స్వాగతం..



నవతెలంగాణ-కాజీపేట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులుగా గెలుపొంది, అసెంబ్లీ నందు ప్రమాణస్వీకారం చేసి ఆదివారం నియోజకవర్గానికి విచ్చేసిన నాయిని రాజేందర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు కాజీపేట డీజిల్ కాలనీ చౌరస్తా నుండి బాపూజీ నగర్ కాజీపేట వరకు ఘన స్వాగతం పలికారు, డప్పుచప్పుళ్ళ మధ్య బైక్ ర్యాలీతో డీజిల్ కాలనీ చౌరస్తా నుండి కాజీపేట మీదుగా రోడ్ షో హనుమకొండ వరకు కొనసాగింది. కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ 62,63 డివిజన్ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాయినికి స్వాగతం పలికిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా:

హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ శాసన స భ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్‌కి వస్తున్న క్రమంలో హనుమకొండ జిల్లా ఎస్సీ డిపా ర్టుమెంట్ చైర్మన్ వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ పెరుమాండ్ల రామకృష్ణ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యేగా గెలుపొందిన నాయిని రాజేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించాడు. తదుపరి బాప్టిస్ట్ చర్చిని దర్శించి అక్కడ ఉన్నటువంటి ప్రజలతో మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అందరికీ కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్, జిల్లా నాయకులు తాళ్లపెల్లి విజయ్, ఆనంద్, సుధాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మోషన్ టాలెంట్‌టెస్ట్‌కు అనుహ్య స్పందన

నవతెలంగాణ-నయీంనగర్

హన్మకొండ నయీం నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌కు అనుహ్య స్పందన లభించిందని మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ దాదాపు 800 పైన విద్యార్థులు ఆదివారం టాలెంట్ టెస్ట్ కు హాజరైనట్లు తెలిపారు. ఐఐటీ, మెడికల్ కోచింగ్‌కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ హన్మకొండలో స్థాపించడం వరంగల్ విద్యార్థులకు ఒక వరం లాంటిదన్నారు. వరంగల్ విద్యార్థులు ఐఐటీ, మెడికల్ కోచింగ్ కోసం హైదరాబాద్, విజయవాడ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా కోటా రాజస్థాన్ వారి మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ లో చేరి అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా 65 కేంద్రాలలో దాదాపు 5 లక్షల పైన విద్యార్థులు ఈ పరీక్ష రాశారని, వీరిలో అత్యధిక మార్కులు సాధించిన 500 మంది విద్యార్థులకు పూర్తి ఉచిత విద్యను రాజస్థాన్ కోటా మోషన్ హెడ్ సెంటర్ నుండి అందించనున్నట్లు తెలిపారు. మోషన్ కాలేజీ హన్మకొండ బ్రాంచ్ లో పరీక్ష రాసిన విద్యార్థులలో మొదటి 3 ర్యాంకులు సాధించిన వారికి 100శాతంఫీజు రాయితీ, తర్వాత 3 ర్యాంకుల వారికి 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈపరీక్షకు సంబంధించిన ఫలితాలు 15 రోజులలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ పరీక్షకు వరంగల్ ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా వచ్చిన విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు, ఈపరీక్ష రాయడానికి ప్రోత్సహించిన అధ్యాపకులకు ప్రత్యేక అభినందనలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈకార్యక్రమంలో మోషన్ కాలేజీ డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్, కాలేజీ సిబ్బంది మురళి, తాళ్లపెల్లి రమేష్‌గౌడ్, దండు రాజు, విజయ్, శశిధర్, పాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జోనల్ స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం..

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం మడికొండలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాల సిఓఈ నందు జోనల్ స్థాయిలో విద్య వైజ్ఞానిక ప్రదర్శన 11, 12 ,13 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా సమన్వయ అధికారిని, పాఠశాల ప్రిన్సిపల్ డి. ఉమామహేశ్వరి మాట్లాడుతూ మూడు రోజులపాటు జోనల్ స్థాయిలో విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రెండవ జోన్ కి సంబంధించినటువంటి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 60 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి 240 మంది విద్యార్థులు 120 మంది గైడ్ టీచర్లు పాల్గొని వారు తయారుచేసిన పరికరాలను ప్రదర్శించనున్నారని, విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నేడు ఉదయం ముఖ్య అతిథులచే ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు, హాజరయ్యే విద్యార్థులకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒక్కరికి తీవ్ర గాయం



నవతెలంగాణ-కన్నాయిగూడెం

ద్విచక్రవాహనాలు ఢీకొని ఒక్కరికి తీవ్రగాయమైన ఘటన కంతనపల్లి శివారు లో ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన పూజారి చిన్ని (రైతు) ట్రాక్టర్ ట్రాలీ కొనడానికి కోసమని వెళ్లుతున్నారు.ఇదే గ్రామానికి చెం దిన వ్యక్తి ఏటూరునాగారం నుంచి బైక్ పై అతివేగంగా వస్తూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో పూజారి చిన్ని కి తలకు తీవ్రమైన గాయం కావడంతో ఏటూరునాగారం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హన్మకొండ అమత హాస్పిటల్‌కి తరలించారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే గండ్ర రాక

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి ఆయన స్వగ్రామం బుద్దారం గ్రామంలో అడుగు పెడుతున్న సందర్భంగా కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ తెలిపారు. నేడు సోమవారం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజ చేసిన అనంతరం కార్య కర్తలతో మాట్లాడి బుద్ధారం నుండి నేరుగా బైక్ ర్యాలీతో గణపురం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పూజ చేసిన అనంతరం గాంధీనగర్ కర్కపల్లి చేల్పూర్ మీదుగా భూపాలపల్లి వెళ్లనున్నట్లు వారు తెలిపారు. బైక్ ర్యాలీకి మండలం నుండి భారీగా తరలి రావాలన్నారు.

ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించిన వరంగల్ పశ్చిమ ప్రజలకు రుణపడి ఉంటా



విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శాసనసభలో శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటి సారిగా హన్మకొండకు వచ్చిన సందర్భంగా డిజీల్‌కాలనీ లో ప్రజలు నాయిని రాజేందర్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. విజయోత్సవ ర్యాలీ కార్యకర్తల జనసందోహంతో డిజీల్ కాలని నుండి భారీ ర్యాలీతో బయలు దేరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు చేరింది. మధ్యలో ఫాతిమా నగర్ లోని మదర్ థెరిస్సా విగ్రహానికి, కలెక్టర్ బంగ్లా వద్ద ఉన్న అమరవీరుల స్థూపం, అదాలత్ జంక్షన్ వద్ద ఉన్న అమరవీరులకు, కాళోజి జంక్షన్ వద్ద ఉన్న కాళోజి నారాయణరావు కాంస్య విగ్రహానికి అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటాను. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటాను. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాను. నా గెలుపుకోసం పనిచేసిన ప్రతిఒక్కరికి నాహదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. నిరంతరం మీకు అండగా ఉంటుంది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు అధికారాన్ని ఇచ్చారని, ఇప్పుడు ప్రజల రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని వెల్లడించారు. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం పూర్తి కాగానే ఆరు గ్యారెంటీలలో రెండింటిని అమలులోకి తెచ్చారని గుర్తు చేశారు. ఇందులో మొదటిది మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు తెచ్చిన పథకం అని వివరించారు. అదేవిధంగా ప్రజలను సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్ధరించి రూ.పది లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకునేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ రెండు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా నాలుగు గ్యారంటీలను కూడా త్వరలోనే ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తుందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

పారిశ్రామిక హబ్‌గా పరకాలను అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

పరకాల నియోజకవర్గం, పట్టణ కేంద్రాన్ని పారిశ్రామిక హబ్ గా చేసి అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది ఆదివారం పరకాలకు రావడంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల పట్టణానికి చేరుకొని మొదటగా కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని నాయకులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణానికి చెందిన పుర ప్రముఖులు, నాయకులు స్థానిక జర్నలిస్టులు సైతం పరకాల అభివృద్ధిపై మెమోరండాన్ని అందజేస్తూ గత పాలకుల చేతిలో అభివృద్ధి నోచుకోలేదని మీపాలనలో అభివద్ధి సాధ్యం చేయాలని తెలపడంతో తప్పకుండా ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా జర్నలిస్టులకు సైతం ఇండ్ల పట్టాలు, నివేశన స్థలాలు అందించే బాధ్యత కచ్చితంగా నెరవేరుస్తానని తెలిపారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అనంతరం భారీ ర్యాలీలో డప్పు వాయిద్యాలు, కళాబృందాలు, కోలాటాలతో ర్యాలీ తీస్తూ స్థానిక బస్టాండ్ కూడలికి చేరుకున్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగెలుపుకు కృషి చేసిన దొమ్మటి సాంబయ్యకు, గన్నోజు శ్రీనివాసచారి, ఇనుగాల వెంకటరామిరెడ్డికి, కొండా దంపతులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నా గెలుపుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కృతజ్ఞతలు తెలిపారు. పరకాల అభివృద్ధి గత పాలకులచే కుంటుపడిందని కేవలం ప్రధాన రోడ్లపై డివైడర్లు తప్ప అభివృద్ధిలో ఎలాంటి పురోగతి లేదన్నారు. తప్పకుండా పరకాల అభివృద్ధిలో నర్సంపేట కంటే రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేస్తానని అందుకు కావలసిన వనరులను రాష్ట్ర ముఖ్యమంత్రి చేత నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని తెలిపారు. పరకాల పట్టణంతోపాటు నియోజకవర్గంలో రైతుల అభివృద్ధి జరగాలంటే పారిశ్రామిక చైతన్యం రావాలని, ఆధునిక పద్ధతిలో మార్కెటింగ్ వ్యవస్థను యంత్ర పరికరాలను రైతులకు అందించే విధంగా ఒక నూతన ఒరవడికను ఏర్పాటు చేస్తానని, నిరుద్యోగ యువత కోసం పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేసి ఉపాధి కల్పించే దిశలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, మహిళల అభివృద్ధి కోసం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మహిళా అభివృద్ధి బ్యాంకులు ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా వ్యాపార అభివృద్ధికి విద్యారంగా పటిష్టతకు ప్రణాళికంగా అధికారులచే ప్రణాళికలను రూపొందించి అభివృద్ధిలో పరకాలను ముందు తీసుకెళ్లాలా సహకరిస్తానన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దొమ్మటి సాంబయ్య, గన్నోజు శ్రీనివాసచారి, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, కొయ్యడ శ్రీనివాస్, కటుకూరి దేవేందర్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్, రాజేశ్వరరావు, పరమేశ్వర్, మల్లారెడ్డి, అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు అధికారులు ఉత్తమ సేవలందించాలి: ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

ప్రజలకు ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 10 ఏళ్ల పాలనలో ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు అనునిత్యం ప్రజాసేవలో అందుబాటులో ఉండి బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా 6గ్యారంటీ స్కీంలలో రెండు పథకాలను ప్రారంభించారని అందులో ఒకటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండవది రూ.10లక్షలతో ఆరోగ్యశ్రీ సౌకర్యాన్ని అందించడం జరుగు తుందన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు తప్పక సద్వినియం చేసుకొని అభివృద్ధి చెం దాలన్నారు. అనంతరం అధికారుల సమక్షంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా డిఎచ్ఓ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, రెవెన్యూ డివిజన్ అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు మరో ఛాన్స్

ఈ నెల 20 నుంచి దరఖాస్తుల స్వీకరణ
జనవరి 6న ముసాయిదా
ఫిబ్రవరి 8న తుదిజాబితా ప్రకటన

నవతెలంగాణ-మల్హర్‌రావు

18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకునేందుకు మరో చాన్స్ వచ్చింది. గ్రామపంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలు ఉండడంతో ఎన్నికల సంఘము సదరు ప్రక్రియకు కసరత్తు చేస్తోంది. ఏటా ఓటరు జాబితా సవరణ షెడ్యూల్ ప్రకటిస్తోంది.ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలుమార్లు అవకాశం ఇచ్చింది. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి అక్టోబర్ లో తుది జాబితా ప్రకటించగా నవంబర్ రెండవ వారంలో అనుసంధాన జాబితా ఇచ్చింది. దాని ప్రకారమే ఎన్నికలు నిర్వహించింది.

జనవరి 5 వరకు గడువు..

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 20 నుంచి ఓటర్ జాబితా సవరణ చేపట్టనున్నారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓ) మళ్ళీ ఇంటింటికి తిరిగి కొత్త దరఖాస్తులతోపాటు మార్పులు సవరణలు ఉంటే వివరాలు సేకరిస్తారు. ఈ ప్రక్రియ 2024 జనవరి 5 వరకు చేపట్టనున్నారు. అదే నెల 6న ముసాయిదా జాబితా ప్రకటిస్తారు.22 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు.బిఎల్‌ఓ లు మరోసారి సర్వే చేపట్టి పరిష్కరిస్తారు.2024 ఫిబ్రవరి 2న జాబితా పరిశీలించి అదే నెల 8న తుది ఓటర్ జాబితా ప్రకటిస్తారు.



వచ్చే నెల 1న ప్రామాణికం..

జాబితాలో పేరు లేనివారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు 2024 జనవరి 1నాటికి 18 ఏళ్ళు నిండిన వారు అర్హులని ఎన్నికల సంఘం పేర్కొంది. సిఈఓ వెబ్సైట్ లో గాని స్థానికంగా ఉండే బిఎల్‌ఓ వద్దగాని ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరిలో ఇచ్చే తుది జాబితాలో పేరు ఉంటే లోక్ సభ ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవచ్చు.

ప్రత్యేక క్యాంపేయిన్..

పోలింగ్ బూత్ స్థాయిలో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపేయిన్ నిర్వహించనున్నారు.శని,అది వారాలు ప్రత్యేకంగా కార్యక్రమం జరగనుండగా ఎన్నికల సంఘం త్వరలోనే తేదీలను ప్రకటించనుందని అధికారులు చెబుతున్నారు. స్థానికంగా ఉండేవారు కొత్తగా నమోదుతోపాటు మార్పులు చేర్పులు తొలగింపు కోసం అర్జీలను బిఎల్‌ఓ లకు అందించాల్సి ఉంటుంది.

సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి

కుమ్మరి రాజు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపురం మండలంలోని కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ హాస్టల్ విద్యార్థిని పై అసభ్యకరంగా మాట్లాడిన టీచర్ పై చర్య తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమండ్ చేశారు. సమస్యను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాళేశ్వరంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులపై అసభ్యకరంగా మాట్లాడుతున్న టీచర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. గత వారం రోజుల నుంచి విద్యార్థులను అసభ్యకరమైన మాటలతో మాట్లాడుతున్నా పట్టించుకోకుండా ఉన్న మేనే జ్మెంట్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా విద్యార్థిని సమస్యను చెప్పుకోవడానికి ప్రిన్సిపల్ దగ్గరికి వెళ్లిన పట్టిం చుకోకుండా ఉండడం దుర్మార్గమన్నారు. హాస్టల్లో చదు వుకుంటున్న విద్యార్థులకు కనీసం భోజన సదు పాయం అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో కనీసం మౌలిక వసతులు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. విద్యార్థులకు భోజనం సరిగ్గా లేకపోవడం తల్లిదండ్రులకు చెప్పి ఇంటి నుంచి భోజనం తెప్పించుకొని తినే పరిస్థితి హాస్టల్ లో నెలకొన్నదని అన్నారు. హాస్టల్ సమస్యలు అన్నిటిని వెం టనే పరిష్కరించాలని కోరారు. లేదంటే ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

ట్రాక్టర్ బోల్తా..డ్రైవర్ మృతి



నవతెలంగాణ-శాయంపేట

ట్రాక్టర్ లో వరిధాన్యం తరలిస్తుండగా కోలుకుంట మూల మలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి డ్రైవర్ వైద్యుల మధుసూదన్ రెడ్డి (45)పై పడడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన వైద్యుల మదుసుధన్ రెడ్డి ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ప్రతి రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం 10 గంటలకు మైలారం గ్రామానికి చెందిన కుక్కల సుధాకర్, సారయ్యల పొలం నుండి కల్లానికి వడ్లు తరలించుటకు కిరాయికి వెళ్లాడు. టాక్టర్ ద్వారా వడ్లు తీసుకుపోతున్న క్రమంలో కోలుకుంట కట్ట ములమలుపు వద్ద ట్రాక్టర్‌ను మలుపుతుండగా ట్రాక్టర్ ఇంజన్ టైర్లు లోతట్టు ప్రాంతానికి జారి ట్రాక్టర్ అదుపు తప్పి పెరుగు.సారయ్య పొలంలో బోల్తా పడగా, డ్రైవర్ మదుసుదన్ రెడ్డి పై ట్రాక్టర్ ఇంజన్ పూర్తిగా మీద పడి పోయింది. పెరుగు సారయ్య పొలాన్ని కోస్తున్న పోషయ్య గమనించి గడాల రాజయ్య, కాగితం రాంచరణ్ ల సహాయంలో ట్రాక్టర్ క్రింద పడి ఉన్న మధుసూదన్ రెడ్డి ని గట్టు పైకి తీసి చూడగా అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మతుడి భార్య వైద్యుల శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. మధుసూదన్ రెడ్డి మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీశివ మార్కండేయ వెంకటేశ్వర ఆలయాల సముదాయాలలో కార్తీకమాసం శుక్లపక్షంను పురస్కరించుకొని ఆదివారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ స్వామివారికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య శివపార్వతుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్యప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట చౌరస్తాలోని నిరు పేదలకు లయన్ క్లబ్ హను మకొండ ఆద్వర్యంలో లయన్ చైతన్యరెడ్డి-దేవి దంపతులు వారి 14వ వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం రాత్రి దుప్పట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దకృథంతో పేదవారికి తోచిన సహాయాన్ని చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సయ్యద్ సర్ఫరాజుద్దీన్, సుభాష్, చైతన్య రెడ్డి, దేవి, నజియా, ప్రవీణ్, చక్రాధర్ తదితరులు పాల్గొన్నారు.

దెయ్యాల వాగులో వెంకట్ రెడ్డి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని దుంపలగూడెం గ్రామానికి చెందిన దాసరి చిన్న వెంకటరెడ్డి మతదేహం వారం రోజుల తర్వాత దెయ్యాలవాగులో లభ్యమయింది. ములుగు డి.ఎస్.పి రవీందర్ కథనం ప్రకారం ఈనెల 6న పసర పోలీస్ స్టేషన్లో వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు వెంకట్ రెడ్డి కనబడడం లేదని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం దెయ్యాల వాగు శేషు మడుగు ప్రాంతంలో కొందరు ఒక గుర్తుపట్టని స్థితిలో ఉన్న మతదేహాన్ని చూసి సమాచారం ఇవ్వడంతో పరిశీలించగా మతుని తువ్వాలలో రాళ్లు కట్టి నీటిలో విడిచిపెట్టినట్లుగా ఉందన్నారు. అంతేకాక మతుని వ్యవసాయ క్షేత్రం నుండి సుమారు రెండు కిలోమీటర్ల పరిధిలో మతదేహం వాగు నీటిలో లభ్యమవడం తూవాలలో రాళ్లు కట్టి ఉండడం అరికాలు ప్రాంతంలో ఇంజురీస్ కావడం చూస్తే ఇది అనుమానాస్పదంగా ఉన్నట్లు తెలిపారు. ఇటీవల కొందరు అడవి జంతువుల కోసం విద్యుత్తు వైర్లు అమరుస్తున్న క్రమంలో ఇది జరిగి ఉండవచ్చా అన్న కోణంలో దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంకట్ రెడ్డి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మత్స్యశాఖ సహకార సంఘాలు ఆర్థికాభివృద్ధి చెందాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

మత్స్యశాఖ సహకార సంఘాలు ఆర్థికాభివృద్ధితో పాటు రాజకీయాల్లో రాణించాలని మాజీ సైనికుడు బిక్షపతి ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగారం గ్రామంలో మత్స్య సహకార సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి మత్స్యశాఖ అధ్యక్షులు దండు కృష్ణమూర్తి, కార్యదర్శి దండు రవి అధ్యక్షత వహించారు. డాక్టర్ కల్నల్ బిక్షపతి ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం ముదిరాజ్ గుర్తింపు కార్డులను అందించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు బిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ సంఘం సభ్యులు సంఘము బలోపేతానికి కృషి చేస్తూ ఆర్థికంగా రాజకీయంగా సంఘటితంగా ఉద్యమించాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయంగా ఎదగాలని అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఎస్.గోపాల్, జిల్లా డైరెక్టర్ పి.రాజు, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన మంచాల ఎల్లయ్య



నవతెలంగాణ-జఫర్‌గడ్

నూతనంగా మంత్రి పదవి చేపట్టిన రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను ఆదివారం తన నివాసంలో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ కృషితో రాష్ట్రంలోనే ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎల్లయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మండల అభివృద్ధి కూడా తోడ్పడు అందిస్తారని, మండలాన్ని అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే కడియంకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఎమ్మెల్యే కడియం శ్రీహరిని టీఎస్ ఎమ్మార్పీఎస్ వంగపల్లి శ్రీనివాస్, యాపాకుల భాస్కర్, ఇటికాల రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవాల్సిందిగా కడియంను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2000-01 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్స్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయత సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగిపోయారు.చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ, వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని తీర్మానం చేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, రమేష్ శర్మ, చంద్రారెడ్డి, యాదవ రెడ్డి, నబీ సాహెబ్, మల్లికార్జున్, యాదగిరి, నర్సింహాచారి, రామస్వామి, శరబందం సోమారెడ్డిలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీపాల్, ప్రశాంత్, అజయ్, రవీందర్ రెడ్డి, ఎల్లేష్, సుమన్, యాకూబ్, నర్సింహ, రమేష్, యాకన్న, మధు, పరుశురాములు, శ్రీకాంత్ జాంభా, సాయి కుమార్, సుధాకర్, నిలీకాంత్, వెంకట్ రెడ్డి, యాకస్వామి, ఉప్పలయ్య, రాజు, నరేష్, బాలరాజు, మల్లేష్, శంకర్, యాదగిరి, కిషన్, ఉదయ్, నాగరాజు, రవిలాల్, బద్రు, రవి, నరేష్, మహేందర్, సంధ్య, రజని, వరలక్ష్మి, సైదమ్మ, అన్నపూర్ణ, శ్రీలత, సరిత, రజిత, అనంతలక్ష్మి, ప్రేమలత, సునిత తదితరులు పాల్గొన్నారు.



తాటికొండలో...

స్టేషన్‌ఘనపూర్ : మండలంలోని తాటికొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 వార్షిక ఏడాదిలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బాధ్యత తీసుకున్న పూర్వ విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పూర్వ విద్యార్థి వాకులమాల రాఘవాచార్య దంపతులు జ్ఞాపికలు ఉచితంగా అందజేశారు. 32 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యా బోధనలు చెప్పిన ఉపాధ్యాయులైన సౌమిత్రి ధర్మచార్యులు, పద్మజ, శంకరలింగం, కిష్టయ్య, సుదర్శన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాజీ సీఎం కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని మండల కేంద్రంలో శ్రీ బీరప్ప దేవునికి ఆదివారం గ్రామశాఖ ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కేమిడి యాదగిరి,పిఎస్ఎస్ చైర్మన్ మల్ల శ్రీశైలం,ఎడ్ల రాజు, లింగాల వెంకటేష్, కేలపు లక్ష్మీనారాయణ, బోయిని జంపి, సీనియర్ నాయకులు బింగి స్వామి, జాగిలాపురం అబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి జానీ, నాగిడి నర్సి రెడ్డి, నీలం నర్సయ్య ఎగితే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



సమ్మక్క సారక్క దేవతలకు మొక్కు సమర్పణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యాపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు రాగం నారాయణ యాదవ్ ఆదివారం సమ్మక్క సారక్క తల్లులకు మొక్కు సమర్పించారు. 2023లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని నా ఇష్ట దైవమైనటువంటి మేడారం సమ్మక్క సారక్క వన దేవతలను కోరుకున్నారు. ఈ మేరకు మేడారం సమ్మక్క, సారక్క తల్లులకు మొక్కును చెల్లించుకున్నారు.

యువకుడిపై కత్తితో దాడి

- ఆస్పత్రికిలో చికిత్స పొందుతున్న యువకుడు

నవతెలంగాణ-మరిపెడ

ఓ వ్యక్తి వెంట తెచ్చుకున్న కత్తితో యువకుడిపై దాడి చేసి పక్కటెముకలో పొడిచాడు. ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మరిపెడ అదనపు ఎస్సై జీనత్ కథనం ప్రకారం తండధర్మారం గ్రామానికి చెందిన కొలకపంగ ఉప్పలయ్య అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన పడిశాల లక్ష్మీ (వితంతు) కొంత కాలంగా లైంగికంగా వేదిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం కూడా లక్ష్మీ ఇంటి వద్దకు వచ్చి వేదిస్తున్నాడు. బాధితురాలి కుమారుడు పడిశాల శివయ్య (19) కలుగజేసుకొని మా అమ్మను ఎందుకు వేదిస్తున్నావని ఉప్పలయ్య నిలదీసే ప్రయత్నం చేశాడు. ఇద్దరు మధ్య పెనుగులాట చోటు చేసుకొని ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో ఉప్పలయ్య పథకం ప్రకారంగా తన వెంట తెచ్చుకున్న కత్తితో ఒక్కసారిగా బాధితురాలు కుమారుడు అయిన శివయ్య పక్కటెముకలో పొడిచాడు. స్థానికులు ఉప్పలయ్యను పట్టుకుని దేహశుద్ధి చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న మరిపెడ అదనపు ఎస్సై జీనత్ చేరుకొని విచారణచేపట్టారు. యువకుడిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. యువకుడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది. కత్తిని స్వాధీనం చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

డిసెంబర్ 3నే పాలకుర్తికి నిజమైన స్వాతంత్రం





- పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజలు తిరగబడ్డారు
- 15 ఏళ్లలో జరగని అభివృద్ధిని 5 ఏళ్లలో చేసి చూపిస్తా
- సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉంటా
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో నవంబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో డిసెంబర్ 3న వెలువడిన ఫలితాలతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. యశస్విని రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే హోదాలో పాలకుర్తికి చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో పాటు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలో శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులతో పాటు ఝాన్సీ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని తొర్రూరు,పాలకుర్తిలోరాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పాలకుర్తిలో గల బృందావన్ గార్డెన్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ విస్నూర్ దేశ్ముఖ్ ఆగడాలను ఎదిరించడంతో పాటు నైజాం, నవాబులకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ, షేక్ బందగి, దొడ్డి కొమరయ్య, నల్ల నర్సింహులు పోరాటస్ఫూర్తితో పాలకుర్తి ప్రజలు పాలకుర్తి నియోజకవర్గంలో 15 ఏళ్లుగా కొనసాగిన రాచరిక పాలనను అంతమొందించారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజల 40 సంవత్సరాల కల నెరవేరిందని గతపది రోజులుగా పాలకుర్తినియోజకవర్గ ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 15ఏళ్లుగా జరగని అభివృద్ధిని ఐదు సంవత్సరాలలో చేసి చూపిస్తానని, పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉన్నారని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. పాలకుర్తి మండలంలో పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్ల పనులు పూర్తిచేయించడంతోపాటు రైతులకు త్వరలోనే సాగునీరు అందిస్తామని, పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామని, అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. చింత చచ్చిన పులుపు చావదు అన్న చందంగా ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యవహరిస్తున్నాడని, ప్రజలను మోసం చేయడంలో దయాకర్ రావు ఘనుడని, మాయ మాటలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు పది లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.కాంగ్రెస్ మేనిఫెస్టోతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు ప్రకటించిన హామీలను అమలు చేస్తానని, ప్రజలందరి సహకారంతో విజయం సాధించానని తెలిపారు. మేము అత్తా కోడళ్ళం పాలకుర్తి సమ్మక్క, సారలమ్మలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, పెద్దవంగర మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, ముద్దసాని సురేష్, నియోజకవర్గ నాయకులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్, కాకిరాల హరిప్రసాద్, ఎర్రబెల్లి రాఘవరావు, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, బానోతు నెహ్రూ నాయక్, నిరంజన్ రెడ్డి, నల్ల శ్రీరాములు, గంగు కృష్ణమూర్తి, మాచర్ల పుల్లయ్య, పోగు శ్రీనివాస్, గాదపాక భాస్కర్, బండిపెల్లి మనమ్మ, వెంగళరావు భాస్కర్ నాయక్, పసులది వెంకటేష్, లోనె శ్రీనివాస్, అడ్డూరి రవీందర్ రావు, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, జలగం కుమార్, బక్క పుల్లయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు అభిమానులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన చీటూరు నాయకులు

లింగాలఘనపురం : పాలకుర్తి ఎమ్మెల్యే యశ్వసిని రెడ్డికి మండలంలోని చీటూరు గ్రామ సర్పంచ్ ఐల మల్లేశం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యశ్వసిని రెడ్డిని కాంగ్రెస్ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నకిర్త మల్లయ్య, ఉపసర్పంచ్ బి.గణేష్, సింధు, ఎర్ర ప్రవీణ్, చెరుకు భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యశస్వినికి ఘన స్వాగతం

దేవరుప్పుల : అతి చిన్న వయసులోనే తక్కువ సమయంలో ఎక్కువ మెజార్టీతో గెలిచి మొదటిసారిగా పాలకుర్తి నియోజకవర్గానికి విచ్చేసిన హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కోడలు మామిడాల యశస్విని రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వా గతం పలికారు. మండలంలోని అప్పిరెడ్డిపల్లి గోల్కొండ గ్రామాల మీదుగా పా లకుర్తికి ఆమె ఆదివారం వెళ్లారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో యువకులు డిజే పాటలతో నాయకులు పుష్ప గుచ్చాలను అందించి శాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాగెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు, ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మీ నారాయణ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, రెడ్డిరాజుల రమేష్, తోటకూరి పాండు కృష్ణ, బుక్య సజ్జన్‌నాయక్, భువనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల ఎల్లప్ప పాల్గొన్నారు.



గజమాలతో నాయకులు కార్యకర్తల ఘన స్వాగతం

తొర్రూరు : మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి మొట్టమొదటిసారిగా ఆదివారం రాత్రి తొర్రూరు పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టిన మొదటి వ్యక్తిగా, 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో ఓడగొట్టిన యువ ఎమ్మెల్యేగా రికార్డులు సాధించిన యశస్విని రెడ్డి తొలిసారిగా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రానికి రావడంతో కార్యకర్తలు నాయకులు ఉత్సాహంగా పాల్గొని, టపాసులు కాల్చుతూ, నినాదాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేసిన ఘనత, విజయం పాలకుర్తి ప్రజలదేనని, తన గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పాలకుర్తిలో తన గెలుపు ఒక చారిత్రాత్మక విషయం అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాకిరాల హరి ప్రసాద్, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మేకల కుమార్, అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమా రాజశేఖర్, ఆ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ రాము, రెండవ వార్డ్ కౌన్సిలర్ పూనం రోజా ప్రభుదాస్, పెదగాని సోమయ్య, కాంగ్రెస్ యువ నాయకుడు తూణం శ్రవణ్ కుమార్, బిక్షం గౌడ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



కారు బైక్ ఢీ - ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం రాత్రి మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఫ్లైవర్ బ్రిడ్జి పై చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లుట్ల గ్రామానికి చెందిన పెరబోయిన సత్తయ్య అనారోగ్యానికి గురికావడంతో ఆయన కొడుకులు పేరబోయిన వెంకటేష్, శ్రీను ద్విచక్ర వాహనంపై జనగామ ఆసుపత్రికి తరలిస్తుండగా జనగామ నుండి సూర్యాపేట వైపు వెళ్లుతున్న కారు ఢీకొనడంతో సత్తయ్య(67) అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటేష్, శ్రీను కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

- మాజీ ఎమ్మెల్సీ నివాళులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గోడకుంటి అంజయ్య (65) హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు. 6వ తేదీన సొంత పని నిమిత్తం గ్రామానికి వచ్చి తిరిగి వెళ్లే గ్రామంలో ఆలేరు రోడ్డులోని వైన్ షాప్ ఎదురుగా ట్రాక్టర్ కేజీబీలు తాకడంతో తీవ్ర గాయాలైన అంజయ్యను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడినుండి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ కుమార్ తెలిపారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు. కాగా మృతుని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.



నూతన ఎమ్మెల్యేకు సమస్యల స్వాగతం..!



నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నూతన ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్‌కు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గత పాలకులు చేసిన కొన్ని లోపాల వల్ల ప్రజలు వ్యతిరేకత భావాన్ని పెంచుకున్న పరిస్థితి నెలకుంది. డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం 44 గ్రామపంచాయతీలతో మున్సిపాలిటీ పట్టణం కలిగి ఉంది. సుమారు లక్ష జనాభా కలిగిన అతిపెద్ద మండలంగా మరిపెడ ఉంది, అంతేగాక ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, మహబూబాద్, జిల్లాల మధ్యలో పట్టణ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నగరాల సరసన మరిపెడ చేరుతుంది. అయినా నేటికీ అనేక సమస్యలు పరిష్కారంకాక వెక్కిరిస్తున్నాయి. నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యేకు ఆ సమస్యలు సవాల్ మారే పరిస్థితి ఉండొచ్చని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మరిపెడ (బంగ్లా) ఆర్టీసీ బస్టాండ్ 1975లో ఏర్పడిన నాటి నుండి నేటికీ ఎలాంటి అభివృద్ధి చెందకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా ఉంది. పాలకులు అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి చెందలేదు. కానీ బస్టాండు కాంప్లెక్స్‌లో పలు వ్యాపార సముదాయాల ద్వారా ఆర్టీసీ రీజినల్ పరిధిలోని పెద్ద మొత్తంలో ఆదాయం అందిస్తున్న బస్టాండు మరిపెడ ఉంది. అభివృద్ధి చేయడంలో గత పాలకులు వైఫల్యం చెందినట్లు పలువురు ప్రయాణికులు, పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ కాలంలో బస్టాండ్ సీసీలు నిర్మాణం చేసి ఆధునీకరిస్తామని రెండు కోట్ల రూపాయలు అంచనాలు వేసి గాలికి వదిలేసిన సందర్భాన్ని ప్రయాణికులు గుర్తు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. కానీ వారు పండించిన పంటని మార్కెటింగ్ చేసుకోవడానికి సరైన సౌకర్యం లేక రైతులు రైతులు పడుతున్న బాధలు అంత ఇంత కావు. మిర్చి, వేరుశనగ, పసుపు, పత్తి, మొక్కజొన్న, కందులు వాణిజ్య పంటల దిగుబడి ఈ ప్రాంతంలో ఎక్కువగానే ఉంటుంది. రైతులు మార్కెట్ తరలించడానికి ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ కేసముద్రం, ఇలాంటి ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉంది. గత తెలుగుదేశం పాలనలో మరిపెడ అంగడిలో మార్కెట్ విక్రయాలు జరిగిన విషయం తెలిసిందే. ఏమైందో తెలియదు కానీ ఉన్నట్టుండి మార్కెటు రద్దు చేశారు. మన పాలకుల నిర్లక్ష్యంతో అట్టి మార్కెట్ తొర్రూర్ తరలి వెళ్ళింది. రైతుల చిరకాల కోరిక మేరకు మరిపెడ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మించాలని ఈ ప్రాంత రైతులు నూతన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగానే పాడి పరిశ్రమకంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా పేరు ఉంది. ప్రతి ఇంట్లో పాలిచ్చే గేదలు, ఆవులు రైతులు పెంపొందించుకుంటున్నారు. పాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు కృషి చేస్తున్నారు. సరైన పాల కేంద్రం లేక పేద రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని రోజువారీగా పాలు విక్రయించే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలో మునుపెన్నడూ లేని విధంగా ఆస్తి పన్ను, ఇంటి పన్ను విపరీతంగా పెంచి పట్టణ ప్రజలపై భారంగా మారిందని పట్టణ ప్రజలనుండి గతంలో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. మరో ప్రధానమైన సమస్య 465 సర్వే నెంబర్లు 100లాదిమంది పేదలు 58 జీవో ద్వారా ఉమ్మడి గ్రామపంచాయతీ కాలంలో మూడు వేల రూపాయలు రుసుము చెల్లించి లబ్ధిదారులకు అర్హులైన వారికి పట్టాలు రాలేదని లబ్ధిదారుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. గత ఎమ్మెల్యే ముందు ఈ సమస్యలన్నీ ఉన్న పెద్దగా పట్టించుకున్న పాపం పోలేదని విమర్శలు ఉన్నాయి. దానిని పరిష్కరించడంలో విఫలమయ్యారని దాని ఫలితంగానే ప్రజలు నేరుగా చెప్పుకోలేక దాని యొక్క ప్రభావాన్ని ఓట్ల రూపంలో చూపినట్లు తెలుస్తుంది. ప్రత్యామ్నాయం ప్రభుత్వం కావాలని ప్రజలు కోరుకున్నారు. దాని యొక్క ఫలితమే నేడు డోర్నకల్ నియోజకవర్గంపై ప్రజలు గట్టి తీర్పును ఇచ్చారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నూతన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి డిసెంబర్ 11న మరిపెడకు విచ్చేస్తున్న సందర్భంగా ఆయనకు మరిపెడ మండల పక్షాన సమస్యల స్వాగతం పలుకుతున్నాయి..!

ఎమ్మెల్యే కనకయ్యను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-గార్ల

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కోరం కనకయ్య గెలుపుతో ఇల్లందు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ నాయకులు ఆశా భావం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, బానోత్ హతిరాం, యాకూబ్ పాషా తదితరులు ఉన్నారు.

మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలి

- సేవాలాల్ మండల ఇన్చార్జ్ సురేష్ నాయక్



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంత్రివర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని సేవాలాల్ సేన తొర్రూర్ మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 36 లక్షల గిరిజనులు ఉంటే అందులో 30 లక్షల పైబడి లంబాడీలు ఉన్నారన్నారు. లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న లంబాడీలందరూ కూడా ఏకపక్షంగా ఓట్లు వేయడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ చేసి సముచిత స్థానం కల్పించి మంత్రివర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన జాటోత్ శ్రీనివాస్ నాయక్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దట్టీతో ఎమ్మెల్యే మురళీనాయక్‌కు స్వాగతం



నవతెలంగాణ-మహబూబాబాద్

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ తొలి సారిగా మానుకోటకు వస్తున్న సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ పొలిమేర బేథోల్ గ్రామం వద్ద కాంగ్రెస్‌నాయకులు రామరాజు శంతన్ దట్టి కట్టి అర్చకునితో ఆశీర్వాదంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఏలాంటి అడ్డంకులు లేకుండా సుపరిపాలన కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనకా రామరాజు, ముత్యాల సాయిసింధు, తోట సురేష్, అర్చకులు పూర్ణ చంద్రాచార్యులు పాల్గొన్నారు.



మిత్రుల కుటుంబాలకు సహకారం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆపదలో ఉన్నమిత్రుల కుటుంబాలకు మేమున్నామనే భరోసానిస్తూ ఇతోదికంగా ఆర్థిక సహకారం అందించడంలో ఆత్మసంతృప్తి ఉంటుందని హరిపిరాలకు చెందిన టీచర్ రాయిపెల్లి యాకయ్య అన్నారు. 1991లో పదవ తరగతి చదువుకున్న మిత్రులు ఒక గ్రూప్‌గా కలిసి ఇలాంటి సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో భర్తను కోల్పోయిన అల్లంకి పద్మ కుటుంబానికి అదేవిధంగా అనారోగ్యంతో కోట వెంకటేశ్వర్లు తండ్రి మరణించగా వారిద్దరి కుటుంబాలను పరామర్శించి అల్లంకి దయాకర్‌కి కోట రాములకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా టీచర్ రాయిపెల్లి యాకయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల కలిసి చదువుకున్న అందరం కూడా కుటుంబ సమేతంగా ఆనందంగా గడపాలని ఆకాంక్షతో అందరం కలిసి కష్టసుఖాలు పంచుకుంటున్నామని తెలిపారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్‌లో కూడా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట కనకయ్య, కొదునూరు వెంకటేశ్వర్లు, దూలం ఎల్లయ్య, గోనే వెంకట్ రెడ్డి, తోటరామ్మూర్తి, మా శెట్టి సురేష్ బాబు, బుదారపు రమేష్, యెన్నం సదాకర్, కూరపాటి దేవేశ్వర్, దూకుంట్ల శ్రీనివాస్, మిట్టకోల రాంబాబు, రావుల హరిత, ఉషశ్రీ, తోట జయమ్మ, కస్తూరి రమ, తమ్మి ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.



కోనుగోలు కేంద్రాలను పరిశీలించిన సొసైటీ చైర్మన్ మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఉప్పలపాడు, గౌరారం, వినోబా నగర్, బాలాజీపేట గ్రామాలలో ఆదివారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పర్యటించి సొసైటీ ద్వారా వడ్ల కొనుగోలు సెంటర్లను పరిశీలించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటరెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన రాస వెంకటరెడ్డిని పరామర్శించినట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ తెలిపారు. మండలంలోని రావిరాల గ్రామంలో ఆయన సొంత నివాసంలో ఆదివారం కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు రాస వెంకటరెడ్డి కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు మండల కేంద్రానికి వచ్చి అట్టి సమస్యలను పరిష్కరించి తిరిగి తన సొంత గ్రామమైన రావిరాల వెళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం ప్రమాదవశత్తు అదుపుతప్పి కింద పడిపోవడంతో రాస వెంకటరెడ్డి కాలు విరిగింది. దీంతో ఆయన నివాసంలో పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. అతను త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రేఖ అశోక్, కృష్ణమూర్తి, యాకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పూజ



నవతెలంగాణ-తొర్రూరు

డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం సామూహిక కన్నె స్వాముల పూజను పట్టణంలోని సీనియర్ గురు స్వామి మాజేటి నరసింహా రావు,ఆలయ నిర్వాహకులు రేణికుంట్ల శివ, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తికి వివిధ రకాల పుష్పాలతో స్వామి వారికి అష్టోత్తర శాస్త్ర నామావళి పూజలు నిర్వహిస్తూ, అయ్యప్ప స్వామి మహత్యం 18 మెట్ల విశిష్టతను తెలిపారు. అయ్యప్ప స్వామికి మొదటిసారి మాలధారణ భక్తుల ఇష్టమని, ఎంతో నిష్టతో 41 రోజులు దీక్షను చేసి ఇరుముడితో పాడునేట్టాంబడి ఎక్కి స్వామి వారికీ నెయ్యాభిషేకం చేసుకోవాలని సూచించారు. అప్పుడే దీక్ష ముగిసినట్టుగా భావించాలన్నారు. అనంతరం వచ్చిన స్వాములకు మహాఅన్నదాన వితరణ చేశారు. అన్నదానానికి సహకరించిన చకిలేలా నాగరాజు కుటుంబం, వారి కుమారుడు మణిరాజ్, సీనియర్ గురుస్వామి కొనుగంటి కృపాకర్ రాజు, గాయకుడు పాపయ్య, సీనియర్ స్వాములు, కన్నె స్వాములు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశంతో నిండిపోయింది. కన్నె స్వాములు సాక్షాత్తు అయ్యప్ప స్వరూపంగా భావిస్తూ స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు హాజరయ్యారు.

సీతక్కకు మంత్రి పదవి కేటాయించడం శుభపరిణామం

- పెనుక ప్రభాకర్, ఆట జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-గూడూరు

ములుగు ఎమ్మెల్యే సీతక్కకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రిగా కేటాయించడం ఆదివాసి జాతికే శుభపరిణామం అన్ని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజానీకం గుండెల్లో ఒక ఆదివాసి ఎమ్మెల్యేకు ఇంత గొప్ప అభిమానం ఉండడం సంతోష దాయకమన్నారు. ఒక కోయ జాతి నుంచి పెద్ద మంత్రి పదవి ఇవ్వడం ఆదివాసి సమాజానికే గర్వ కారణమన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన విధానాన్ని గౌరవ ముఖ్యమంత్రికి మరో మారు గుర్తు చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని జీవో నెంబర్ 3, ఆదివాసి హక్కులు, చట్టాలను అమలుపరిచే విధంగా సహకరించాలని వారు కోరారు.

ఎమ్మెల్యే మురళి నాయక్‌కు ఘన స్వాగతం





- మహిళలకు వరం ఉచిత బస్సు ప్రయాణం
- పేదలకు ఆరోగ్య సంజీవని
- మహనీయులకు ఘన నివాళి
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరమని, 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పథకం పేదలకు సంజీవనని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. హైదరాబాద్ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారానంతరం హైదరాబాద్ నుంచి ఆదివారం మురళి నాయక్ మహబూబాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్‌లో ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల పెంపు కార్యక్రమాన్ని, మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. సోనియాగాంధీ ఆశీస్సులతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 9న సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రజలకు అంకితం చేసినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు వరం అని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో పేదలకు ఆరోగ్య సేవలను ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయలకు పెంచడం మూలంగా పేదలకు వైద్య సేవలు అందుతాయన్నారు. రాబోయే వంద రోజులలో ప్రభుత్వం ప్రకటించిన 6గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి తీరుతామన్నారు. విద్యార్థులు, అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు తనను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు అందుబాటులో స్థానికంగానే ఉంటానని, అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. తనపై ఎన్నో ఆశలు పెట్టుకొని నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిరంతరం సేవకునిగా సేవలు అందిస్తానని అన్నారు. నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు పుష్పగుచ్చాలతో మురళి నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, డిఎం అండ్ హెచ్‌ఓ అంబరీష, డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

మహనీయులకు నివాళి...



ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రమాణ స్వీకారం అనంతరం మహబూబాబాద్ వచ్చిన సందర్భంగా భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

అలాగే అమరవీరుల స్థూపం, మహాత్మా గాంధీ, మహాత్మ జ్యోతిబాపూలే, మదర్ థెరిసా, డాక్టర్ జగ్జీవన్ రామ్, చాచా నెహ్రూ, ఇందిరాగాంధీ విగ్రహాల వద్ద ఘనంగా పూలమాలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవిశ్వాసానికి అంతరంగిక చర్చలు..!?

చైర్మన్ పై సందిగ్ధం - వైస్ చైర్మన్ పై సిద్ధం
మానుకోట మున్సిపాలిటీలో రగులుతున్న అగ్గి



నవతెలంగాణ-మహబూబాబాద్

మారిన రాజకీయాలు మానుకోట మున్సిపల్ ప్రజా ప్రతినిధుల పదవులకు ముప్పు తెచ్చాయి. అధికారి పార్టీ అండదండలతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు దక్కించుకున్న నాయకులు భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో మానుకోటలో నామినేటెడ్ పదవుల నాయకుల పదవులకు కాలం చెల్లినట్లైంది. కాంగ్రెస్ కౌన్సిలర్లు తమ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడం కోసం చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకునే అవకాశం ఉందా..? అంటూ లెక్కలు వేస్తున్నారు. 2025 జనవరి 27తో మున్సిపల్ పాలకమండలి సభ్యుల పదవీకాలం ముగుస్తుంది. ఈ క్రమంలో నాలుగు సంవత్సరాలు పూర్తైన తర్వాత అవిశ్వాస తీర్మానం పెట్టుకోవచ్చని మున్సిపల్ చట్టం సూచిస్తుంది. 2024 జనవరి 27 నాటికి మానుకోట మున్సిపాలిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారం చేసి నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఈ క్రమంలో అవిశ్వాస తీర్మానానికి పెట్టడానికి అవకాశం ఉంది.

బలాబలాలు ఇలా...

నాడు నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలలో 19 స్థానాలు టిఆర్ఎస్, పది కాంగ్రెస్, సీపీఎం రెండు, సీపీఐ రెండు, ముగ్గురు ఇండిపెండెంట్‌లు గెలుపొందారు. 36 వార్డులు ఉన్న మానుకోట మున్సిపాలిటీలో సగం పైగా టిఆర్ఎస్ గెలుచుకోవడంతో డాక్టర్ పాల్వాయ్ రామ్మోహన్ రెడ్డి చైర్మన్‌గా, ఫరీద్ వైస్ చైర్మన్‌గా నాడు నియామకం అయ్యారు. ఈ రెండు పదవులకు టిఆర్ఎస్‌లోని మరి కొంత మంది నాయకులు పోటీ పడ్డప్పటికీ అప్పుడు ఎమ్మెల్యే శంకర్ నాయక్ సూచన మేరకు వారిని ఎన్నిక చేశారు. ఈ క్రమంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వారిద్దరి పదవులకు గండం పొంచి ఉంది.

ప్రస్తుత బలాబలాలు...

ప్రస్తుతం మహబూబాబాద్ మున్సిపాలిటీలో సీపీఎంకు ఇద్దరు, సీపీఐకు ఇద్దరు కౌన్సిలర్‌లు, కాంగ్రెస్‌లో పది మంది ఉండగా స్వతంత్ర కౌన్సిలర్ రవికుమార్ మృతి చెందగా 35 మంది కౌన్సిలర్లలో మిగిలిన వారు టిఆర్ఎస్ వెంట ఉన్నారు. ఇంతకాలం పాలకమండలి సభ్యులపై ఆగ్రహంగా ఉన్న టిఆర్ఎస్‌లోని కొంతమంది అవిశ్వాసానికి సై అంటున్నారు. ఈ క్రమంలో టిఆర్ఎస్ వెంట ఎంత మంది కౌన్సిలర్లు ఉంటారు..? కొంతమంది టిఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా అవిశ్వాసం వైపు మొగ్గు చూపుతున్నట్లుగా ప్రచారం జరుగుతుంది.

టార్గెట్ వైస్ చైర్మన్‌గా మంతనాలు...

మహబూబాబాద్ మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం టార్గెట్ వైస్ చైర్మన్ ముందుకు సాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. చైర్మన్ సామాజిక వర్గానికి చెందిన కౌన్సిలర్లు రాజకీయ పార్టీలు చైర్మన్ వైపు మొగ్గు చూపుతున్నారు. అంతేగాక వివాదాస్పద రహితుడుగా అన్ని వర్గాల ప్రజలకు కలుపుగోలుగా ఉన్న చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టే విషయంలో కౌన్సిలర్లు పూర్తిగా ముందుకు రావడం లేదని ప్రచారం జరుగుతుంది. అదే క్రమంలో చైర్మన్ పైన కూడా అవిశ్వాసం పెట్టాలని గట్టిపట్టు పడుతున్న కౌన్సిలర్లు కూడా లేకపోలేదు. మెజార్టీ కౌన్సిలర్లు వైస్ చైర్మన్ పదవిని దక్కించుకునే క్రమంలో వైస్ చైర్మన్ పదవి టార్గెట్‌గా పావులు కదుపుతున్నారు. అవసరమైన ఆర్థిక వనరులు కూడా పెట్టుకోవడానికి సిద్ధమవుతున్నారు.

టిఆర్ఎస్ కౌన్సిలర్లలో అసంతృప్తి

మున్సిపాలిటీ నుంచి కౌన్సిలర్‌గా ప్రజా బలంతో గెలిచినప్పటికీ తమకు పార్టీ అండదండలు లేవని పార్టీ తమను పట్టించుకోవడంలేదని ఆరోపణలు చేశారు. అంతేగాక కేసీఆర్ ప్రకటించిన 50 కోట్ల అభివృద్ధి పనులను వార్డుల వారీగా పంపిణీ చేయడంలో వార్డు కౌన్సిలర్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయి. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఈ 50 కోట్ల నిధులలో జోక్యం చేసుకొని తనకు అనుకూలంగా ఉన్న కౌన్సిలర్లకు ఎక్కువ నిధులు ఇచ్చారని తనకు అనుకూలంగా లేని వారికి ప్రతిపక్షాల వార్డు కౌన్సిలర్లకు నిధులు కేటాయింపులు అన్యాయం చేశాడని, ప్రతిపక్ష పార్టీల వార్డు కౌన్సిలర్లు సూచించిన పనులను కాకుండ టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన కౌన్సిలర్ అభ్యర్థుల సూచించిన పనులను మాజీ ఎమ్మెల్యే ఎంపిక చేశాడని అప్పట్లో తీవ్ర దుమారం రేపింది. మెజార్టీ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్, ఎంపీ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్, ఎంపీ, మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేసినప్పటికీ కౌన్సిలర్లు సంతృప్తి చెందలేదు. ఈ క్రమంలో తాము ఎంతో కష్టపడి వార్డు కౌన్సిలర్‌గా గెలిచినప్పటికీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమను తమ పదవులను గౌరవించకుండా లెక్కచేయకుండా ఏకపక్షంగా వ్యవహరించి తమ వార్డుల అభివృద్ధి పనులను అడ్డుకున్నారని ఆవేదన చెందుతున్నారు. ఈ క్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టాల్సిందే అంటూ పలువురు కౌన్సిలర్లు చర్చోప చర్చలు నిర్వహిస్తున్నారు. ఈ పరిణామం మహబూబాబాద్ పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

తెలంగాణ యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్

- అభినందించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ



నవతెలంగాణ-మరిపెడ

శభాష్ భూక్య యశ్వంత్ నాయక్ యువతకు రోల్ మోడల్‌గా నిలిచారని, ఆత్మ విశ్వాసం, పట్టుదలతో భవిష్యత్తులో మరిన్ని ఎత్తైయిన పర్వతాలను సునాయాసంగా అధిరోహించి దేశ ఖ్యాతిని నలుదిశలా చాటాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఇటీవల ఆస్ట్రేలియాలోని ఎత్తైన కొస్కియుస్కో పర్వతాన్ని అధిరోహించిన తెలంగాణ యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ నాయక్‌ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాజభవన్‌లో పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ నాయక్‌ను ఆదివారం అభినందించారు. పర్వతారోహణ రంగంలో సాధించిన విజయాలకు ప్రశంస పత్రాన్ని యశ్వంత్ అందించారు. గతంలో అధిరోహించిన పర్వతాల గురించి అడిగి తెలుసుకుని యశ్వంత్ ధైర్య సాహసాలను మెచ్చుకున్నారు.

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని భూక్యతండాకు చెందిన భూక్య రాంమూర్తినాయక్, జ్యోతి దంపతుల చిన్న కుమారుడు భూక్య యశ్వంత్ నాయక్ పలు ఇబ్బందులు చవిచూస్తూ వాటిని తట్టుకొని ఎంతో శ్రమకోర్చి గత ఏడాది జమ్మూ కాశ్మీర్లోని ఎత్తయిన ఖార్దుంగ్‌లా, ఆగస్టులో ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాలను అధిరోహించాడు. చిన్న వయస్సులో రష్యాలోని ఎత్తయిన మౌంట్ ఎల్బ్రస్ అగ్ని పర్వతాన్ని, హిమాచల్ ప్రదేశ్లోని యూనామ్ పర్వతాలను ఇటీవల అధిరోహించి భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి సత్తా చాటాడు. ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరాన్ని అవలీలగా అధిరోహించి భారతదేశ ఖ్యాతిని నలుమూలల చాటిచెప్పాలన్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించబోతున్న సాహస యాత్రకు కూడా యశ్వంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పర్వతారోహణ ఎన్నో సవాళ్లతో కూడుకున్న పని అని, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కృషి చేసి మరిన్ని ప్రఖ్యాత పర్వతాలను దిగ్విజయంగా అధిరోహించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. గతంలో ఎక్కిన పర్వతాల వీడియోలు, ఫోటోలు చూసి చాలా గ్రేట్ అని తెలుపుతూ అభినందించారు. నీలాంటి ధైర్యసాహసాలు కలిగిన వారు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. అనంతరం గవర్నర్ బండారు దత్తాత్రేయకు భూక్య యశ్వంత్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ నెల 11వ తేదీన గ్రీవెన్స్ డే నిర్వహణ

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రీవెన్స్ డేను ఈ నెల 11వ తేదీ సోమవారం నాడు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు ఎన్నికల సందర్భంగా గ్రీవెన్స్ డేను రద్దు చేశారు. మళ్లీ ఈ సోమవారం నుంచి పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. కావున ప్రజలు తమ సమస్యలు, విజ్ఞప్తులు పరిష్కరించుకునేందుకు దరఖాస్తులు అందించవచ్చునన్నారు.

అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గోపీనాథ్

నవతెలంగాణ-గూడూరు

జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకొని నేడు భారత దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు-2023 అవార్డును గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు భారతీయ దళిత సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్‌పి సుమనక్షర్ చేతుల మీదుగా వాంకుడోత్ గోపీనాథ్ అందుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ తన వృత్తిని కొనసాగిస్తూ సామాజిక సేవ చేస్తూ ఉండడంతో దళిత్ సాహిత్య అకాడమీ వారు గుర్తించి ఈ అవార్డును గత మూడు నెలల క్రితం ప్రకటించి ఢిల్లీ కేంద్రంలో ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుండి వాంకుడోత్ గోపీనాథ్ మాట్లాడుతూ నేను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలతో ఎక్కడో మారుమూల ప్రాంతమైన ఏపూరు గ్రామంలో జన్మించిన నాకు ఢిల్లీ స్థాయిలో గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. దీనిని స్ఫూర్తిని తీసుకొని మరెన్నో సేవా కార్యక్రమాలు తోచిన రీతిలో చేస్తానని అన్నారు. నేను చేస్తున్న కార్యక్రమాలతో ఒక్కరి జీవితాల్లోనైనా మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి జితేంద్రమను సార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



నవతెలంగాణ 5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | డిసెంబర్ 10, 2023 | www.navatelangana.com

మేడారంలో భక్తుల సందడి




నవతెలంగాణ -తాడ్వాయి

వనదేవతల దర్శనానికి భక్తులు భారీగా తరలి రావడంతో మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం వేలాదిగా దూర ప్రాంతాల నుండి భక్తులు పిల్లా పాపలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి తల్లుల గద్దెలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు. వేలాది మంది భక్తుల రాకతో ఆదివారం నాడు మేడారం పరిసరాలు భక్తులతో జనసంద్రంగా మారాయి.

కోతుల బాధ నుంచి విముక్తి కోసం ప్రయత్నం

నవతెలంగాణ-గోవిందరావుపేట



పస్రా గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల బాధ నుండి విముక్తి కోసం చిన్న ప్రయత్నం చేస్తున్నట్లు సుమలత సక్రనాయక్ తెలిపారు. ఆదివారం సుమలత సక్రు నాయక్ మీడియాతో మాట్లాడారు. పస్రా గ్రామంలో కోతులను నియంత్రించేందుకు సొంత ఖర్చులతో బోనులను ఏర్పాటు చేశామన్నారు. కోతుల పట్టివేతకు పక్క దుంపలగూడెం గ్రామం బోన్లు కిరా యికి తీసుకొచ్చినట్టు చెప్పారు. ఇందుకు స్థానికులు పట్టపు మల్లారెడ్డి. ఎర్రదనమ్మ. ధరావత్ పున్నం చందర్, తదితరులు సహకారం చేసినట్టు చెప్పారు. పదవిలో ఉన్న సర్పంచ్ పట్టించుకోకపోయినా సర్పంచ్ ఎన్నికలలో ఓటమి చెందిన సుమలత సక్రునాయక్ దంపతులు తీసుకున్న చర్యలను గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఇవే కాకుండా ఇతర సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రజా సేవకు పదవులే అవసరం లేదన్న వారి అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు.

తుఫాన్‌తో నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కాలంలో వచ్చిన తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే పూర్తిస్థాయిలో ఆదుకోవాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారి రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని పసరలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం గ్యానం వాసు అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారి రవికుమార్, సూడి కష్టారెడ్డి మాట్లాడారు. ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లా రైతాంగం పంటలు కోసి రోడ్లమీద పోసి కొన్ని ధాన్యం



కుప్పలు పోసి ధాన్యానికి ఆరబోసు కునేందుకు జాగలేక రైతులు ధాన్యం పొలాల్లో తడిసిపోయిందని అన్నారు. మూడు రోజుల వర్షాల కారణంగా అడుగు ధాన్యం తడిసి మొలకెత్తిందని అన్నారు. వెంటనే తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రధానంగా గోదావరి పరివాహక ప్రాంతంలో మిర్చి తోటలు, కాయలు, పూత దెబ్బతిని గాలికి ఒరిగిందని అన్నారు. 30శాతం పంట దెబ్బతిన్నదని రైతులు పేర్కొంటు న్నారని అన్నారు. నష్టపోయిన మిర్చి ఇతర పంటల రైతు లను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల హామీలు క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిందని వెంటనే ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆరు హామీలలో రెండు అమలు చేశారని, రైతులకు సంబం ధించి రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి రెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, ఎండి అంజాద్ భాష, తీగల ఆదిరెడ్డి, పొదిలి చిట్టిబాబు, గొంది రాజేష్ ,ఎండి దావూద్, కొప్పుల రఘుపతి, కుమ్మరి శీను, వంక రాములు, ఎండిగఫూర్ బాషా, చిరంజీవి, చిన్న తదితరులు పాల్గొన్నారు.



నంది అవార్డు అందుకున్న రామాచారి

- అభినందించిన పెద్దాపూర్ గ్రామస్తులు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ పురస్కారల ప్రదానోత్సవ కార్యక్రమంలో పలు రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన పురోహితులను తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన కసుబోజుల రామాచారి హనుమకొండ పట్టణంలో జోతిష్య వాస్తు, పంచాంగ పురోహిత రంగలో అత్యంత ప్రతిభ కనబరిచాడు. దీంతో కసుబోజుల రామాచారి ప్రతిభను గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ జాతియ స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులు నంది అవార్డుతోపాటు ప్రశంసా ప త్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ.. అవార్డు అందుకున్నందుకు ఆనందంగా ఉందని అవార్డు ఎంపి చేసిన స్వచ్ఛంద సేవా సంస్థ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. కాగా అవార్డు అందుకున్న రామాచారి కి స్వగ్రామం పెద్దాపూర్ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

- జాతీయ చైర్మన్ డాక్టర్ ఎండి యాసీన్
- రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు



జిల్లాలో ఘనంగా మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పాల్ తీయ రాజశేఖర్ నాయక్, రాష్ట్ర ఈసీ సభ్యులు చల్లూరి మహేందర్, అధ్యక్షతన జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేషనల్ చైర్మన్ డాక్టర్ యాసిన్, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు జిల్లాలో మన హక్కుల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ యాసన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగితే రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా న్యాయం పొందవచ్చునని అన్నా రు. ప్రతి ఒక్కరు మనోహక్కులపై అవగాహన కలిగి ఉంటే ఎవరికి భయ పడాల్సిన అవసరం లేకుండా ఉంటుందని అన్నారు. అనంతరం ములుగు ఏరి యా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రామప్ప ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామ్మూర్తి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిలు వ్యాసారపు కర్ణాకర్, రమేష్ రెడ్డి,కార్యదర్శిలు వ్యాసారపు కరుణాకర్, రమేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, తదితరుల పాల్గొన్నారు.

అవినీతిని అంతం చేయడమే ఎన్‌హెచ్ఆర్సీ ధ్యేయం

నవతెలంగాణ-మల్హర్‌రావు



నిరంతరం అవినీతిపై పోరాటం చేస్తూ అవినీతి మహమ్మారిని అంతం చేయడమే ఎన్‌హెచ్ఆర్సీ ధ్యేయమని భూపాలపల్లి జిల్లా మానవ హక్కుల మండలి అధ్యక్షుడు సభావాట్ నాగరాజు అన్నారు. జాతీయ ఎన్ హెచ్ ఆర్సీ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుర్ర రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రములోని కొము రయ్య భవన్‌లో అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అవినీతి, లంచం, చేతులు తడపందే ప్రభు త్వ కార్యాలయాల్లో పని అయ్యే పరిస్థితులు లేవని, అవినీతి విశ్వవ్యాప్తం అయిం దన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న అంతర్జాతీయ దినోత్సవాన్ని, జరుపు కుంటామన్నారు. అవినీతి తారాస్థాయికి చేరిందని,.అవినీతిని అంతం చేయదా నికి ఎన్ హెచ్ ఆర్సీ పోరాటం చేస్తోందన్నారు. ప్రభుత్వ కార్యాయల్లో అవి నీతి, కొంత మంది కాంట్రాక్టరులు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించక ఇష్టా రాజ్యంగా వ్యవహరించడం జరుగుతుందని ఆరోపించారు.అవినీతి లేని సమాజం నిర్మించడం మన హక్కు.అవినీతి అంతం మన పంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముడుతనపల్లి ప్రభాకర్,అశోక్ రెడీపీ, మల్హర్, ఘనపూర్ మండలాల అధ్యక్షులు చింతల కుమార్‌యాదవ్, కూతురు రమణ, జిల్లా మీడియా ఇన్‌చార్జి పరకాల సమ్మయ్యగౌడ్, మల్హర్ మండల ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ పాల్గొన్నారు.

మానవ జీవితంలో హక్కుల భద్రత చాలా ముఖ్యం

- జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ రామచంద్రారావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మానవ జీవితంలో హక్కుల భద్రత చాలా ముఖ్యమని,మనిషికి జీవించే హక్కును, చదువుకునే హక్కును, ఓటు వేసే హక్కును కూడా భారత రాజ్యాంగం కల్పించిందని జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జెడ్జి ఎస్ రామచంద్రారావు అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంను పురస్కరిం చుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... భారత దేశానికి స్వతంత్రం రాక ముందు చాలా మందికి ఓటు వేసే హక్కు మరియు చదువుకునే హక్కు లేదన్నారు. భారత రాజ్యాంగం హక్కులతో పాటుగా విధులను కూడా కల్పించిందని, హక్కులను అనుభవించడం తో పాటు విధులు నిర్వర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఒకరి హక్కులకు మరొక్కరు భంగం కలిగించడం నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు ఇతరులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ కోలుకోవాలని పూజలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తుంటి గాయం నుండి త్వరగా కోలుకో వాలని ఆదివారం మండలంలోని చల్వాయి పంచాయతీ పరిధిలో గల ఫ్రూట్ ఫామ్ సమ్మక్క సారలమ్మ ఆలయంలో చల్వాయి సర్పంచ్ ఈ సం సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్వాయి సర్పంచి ఈసం సమ్మయ్య ఆలయ ప్రధాన పూజారిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకొని సాధారణ స్థితికి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల అనంతరం కొద్దిగా అనారోగ్యం బారిన పడిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి కూడా కోలుకోవాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపల్లి సర్పంచ్ ఈక అంజిబాబు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి లకవత్ నరసింహనాయక్, అధికార ప్రతినిధి బుర్రెడ్డి మధుసూదన్‌రెడ్డి, చల్వాయి గ్రామ ప్రధాన కార్యదర్శి బైకానీ ఓదెలు, గ్రామ ఉపాధ్యక్షులు కొంపెల్లి కష్టారెడ్డి, గామా యూత్ అధ్యక్షులు గుండె శ్యామ్, యూత్ గ్రామ ప్రధాన కార్యదర్శి కురుష పెళ్లి విజయ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దర్శనాల సంజీవ బుడిగె రఘు వీరు, రైతు కమిటీ అధ్యక్షులు మీసా రవి, గోదా కనకయ్య, రాసమల్ల సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి వెంకన్న, గజ్జల రంజిత్, గోద శంకర్, పల్లె నాగేంద్ర, పాపయ్యపల్లి యూత్ అధ్యక్షులు తిరుపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



బడిబాట పిల్లలకు గుర్తింపు సర్వే

- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ

నవతెలంగాణ - ములుగు

జిల్లా లో 6 సమవత్సరాల నుండి పందొమ్మిది సంవత్సరాల వయసు కలిగిన బడి బయట పిల్లల గుర్తింపు సర్వే జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని ఆదివారం తెలిపారు. ఈ సర్వే ను కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లు తమ కాంప్లెక్స్ పరిధి లోని అవాస ప్రాంతాలలో నిర్వహించాలని చె ప్పారు. ఈ నెల రోజుల పాటు ఒక ప్రణాళిక ప్రకా రం తమ కాంప్లెక్స్ లోని అన్ని ఆవాస ప్రాంతాల్లోని ప్రతీ గహం ను సందర్శించి బడి బయట పిల్లలు ఎవరైనా ఉంటే వారి వివరాలు సేకరించాలని సూ చించారు. 6-14 సంవత్సరాల వయసు కలిగిన పి ల్లలను గుర్తించిన వెంటనే వారి వివరాలు అదేరోజు ప్రభంద్ పోర్టల్‌లో నమోదు చేసి, ఆ పిల్లలకు అందుబాటులో గల పాఠశాల లో చేర్పించాలని తెలిపారు. 15-19 సమావత్సరాల వయసు కలిగిన బడి బయట పిల్లలు ఉన్నట్టయితే వారిని ఓపెన్ స్కూల్ పద్ధతి లో వారిని నమోదు చేయాలని కోరారు. ఈ సందర్భంగా క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లు తమ పరిధి లోని వ్యవసాయ క్షేత్రాలు, హెూటల్ లు, ఇటుక బట్టీలు, ధాన్యం కొనుగోలు మిల్లులు,సినిమా హాల్ లు వంటి పని చేసే ప్రదేశాల్లో తప్పని సరిగా సర్వే చేసి ఆ ప్రదేశాలలో బడి వయసు పిల్లలు ఎవరైనా ఉన్నట్టయితే వారి



యాజమాన్యానికి విద్యా హక్కు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం గురించి అవగాహన కల్పించి పిల్లలను పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. జిల్లా ను బడి బయట పిల్లలు లేని బాల కార్మికులు లేని జిల్లాగా గుర్తింపు తీసుకొని రావాలని కోరారు. మండల విద్యాశాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తు ప్రతీ రోజు సమాచారాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందచేయాలని తెలిపారు.

పర్యాటకులతో కిక్కిరిసిన లక్నవరం పర్యాటక కేంద్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పర్యాటక కేంద్రం ఆది వారం పర్యాటకులతో కిటకిటలాడింది. ములు గు జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాలు హైదరా బాద్ ఇతర రాష్ట్రాల రాజధానుల నుండి పర్యాట కులు అధిక సంఖ్యలో లక్నవరం పర్యాటక కేంద్రం ను తిలకించారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు చా ర్జీలు లేకపోవడం వల్ల కూడా పర్యాటక కేంద్రానికి



మహిళ పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చినట్లు ఆ శాఖ అధికారులు తెలుపుతున్నారు. చార్జీల ద్వారా ఆదాయం రాకపోయినా పర్యాటక కేంద్రానికి తరలి వచ్చినందున ఈ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమ కూరుతుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహిళా పర్యాటకులు కూడా నేరుగా లక్నవరం పర్యాటక కేంద్రానికి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సెలవు రోజు కావడంతో సహజంగానే పర్యాటకుల రద్దీ అధికంగా ఉంటుం దని వారికి అవసరమైన ఏర్పాట్లను చేయడంలో అధికార సిబ్బంది నిమగ్నమై ఉన్నారని అన్నారు. మరో రెండు నెలల పాటు పర్యాటక కేంద్రానికి ప ర్యాటకుల తాకిడి ఉంటుందని మేనేజర్ శంకర్ తెలిపారు. ఫిబ్రవరిలో మేడారం జాతర ఉన్నందున అప్పటివరకు నిరంతరంగా పర్యాటకులు లక్నవరం పర్యాటక కేంద్రాన్ని సందర్శిస్తూ లక్నవరం అందాలను వీక్షిస్తుంటారని తెలిపారు.



సమ్మక్క- సారలమ్మ, కోయపూనెం జాతీయ వేదిక

చైర్మెన్‌గా సిద్ధబోయిన అరుణ్‌కుమార్

నవతెలంగాణ -తాడ్వాయి

సమ్మక్క- సారలమ్మ జాతీయ వేదిక చైర్మన్ గా మేడారం ప్రధాన పూజారి సిద్ధబోయిన అరుణ్ కుమార్ ను నాలుగు రాష్ట్రాల కోయ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా అన్నవరం హనుమంతరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సారమ్మ కోయ పునెం జాతీయ కమిటీ కోఆర్డినేటర్ మహిపతి సంతోష్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ కమిటీ సమ్మక సార్లమ్మా చరిత్ర పై జాతీయ స్థాయి లో అల్ ఇండియా లో పరిశోధన చేసి పుస్తక రూపంలో చరిత్ర అందిస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఛత్తీస్‌ఘడ్ నుండి ఆలం ఆనందరావు, వాసం చెంద్రశేఖర్, మహా రాష్ట్ర నుండి శంకర్, రమేష్, ఆంధ్రప్రదేశ్ నుండి పాయం రాజేందర్, వీర బాబు, తెలంగాణ నుండి పూజారులు, సిద్ధబోయిన సురేందర్, సిద్ధబోయిన వసంతరావు, కుర్సం రవి, చందా మహేష్, సీతక్క యువ సేన అధ్యక్షులు చేర్ప రవీందర్, సమ్మక్క సారలమ్మ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ కాకా నర్సింగరావు, అర్రేమ్ లచుపటేల్, ఈర్ప సునీల్, తో పాటు 100 మంది వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం



మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన మేకల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం బాధి కుటుంబ స భ్యులను జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారద దుర్గయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పింగిలి రవీంద్రారెడ్డి, పింగిలి మల్లారెడ్డి, మూడెత్తుల రాజు, ధాగం రమేష్, మోత్కూరు రాజు, మన్కుర్తి చందు, ఓడేటి రాజేందర్ రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గాఎన్నికైన దనసరి సీతక్క కు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్ లో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పున్నం శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకటపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గుడ్ల దేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

- మత సామరస్యాన్ని చాటిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ - ములుగు



భారతదేశం సర్వ మతాలకు నిలయమని, సమానత్వంతో జీవించడమే మనందరి మతమని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు.ఆదివారం ము లుగు జిల్లా కేంద్రంలోని మణికంఠ కుటీరంలోని అయ్యప్ప స్వాములకు సబ్ రిజిస్ట్రార్ తస్లీమా (అన్నదానం) భిక్ష చేసి మత సామరస్యాన్ని చాటు కున్నారు.అయ్యప్ప దీక్షదారులకు (అన్నదానం) భిక్ష చేపట్టిన తస్లీమా, వారి మధ్యలో కూర్చొని సహంపక్తి భోజనం చేశారు, అనంతరం తానే స్వయంగా విస్తారాకులు తీశారు. భారతదేశం విభిన్న సాంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీక అని, మతాలు వేరైనా భావాలు భావాలు ఒక్కటేనని తస్లీమా అన్నారు. మతం కన్న మానవత్వం గొప్పదని, ఐక్యమత్యంగా ఉంటూ స్నేహ భావంతో మెలగాలని తస్లీమా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటీర గురు స్వామి రమేష్, స్వాములు, తదితరుల పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు

- హోండా షోరూం యజమాని తాజు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

నూతనంగా ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి అయిన ధనసరి అనసూయ(సీతక్కకు) మం డల కేంద్రానికి చెందిన హెూండా షోరూం యజ మాని తాజు ఆదివారం హైదరాబాదులో ప్రజా భవన్‌లో కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. కాగా తాజు ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సీతక్క గెలుపు కోసం అహర్నిశలు పాటుప డిన సందర్భాలు ఉన్నాయి. అందరికి నాయకుల వలె హెూండా షోరూం యజమాని తాజు కూడా



మంత్రి గెలుపు కోసం అహర్నిశలు కషి చేశారు. పార్టీ ప్రచారాలు కార్యకలాపాలు సీతక్క ర్యాలీలలో చురుకుగా పాల్గొని తన వంతు బాధ్యతగా ప్రజల్ని చైతన్యం చేసినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపు తున్నారు. అయితే గతంలో కూడా అంటే టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సీతక్క గెలుపు కోసం కష్టపడిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఆ సమయంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్న విష యం తెలిసిందే. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎ న్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయ బేరి మోగించడంతో రాష్ట్ర ప్రభుత్వం సీతక్క, మంత్రి కేటీఆర్‌ను ఎదిరించిన తీరును గమనించిన నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సీతక్కకు మంచి స్థానాలు కేటాయించిన విషయం తెలిసిందే. కాగా ఆమె గెలుపు కోసం మండల నాయకులతో పాటు తాజు కూడా ఎంతో విశేషంగా కృషి చేసినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. మంత్రి సీతక్క కూడా తాజుకు కతజ్ఞతలు తెలిపారు .

కోటగుళ్లలో ములుగు ఎస్ఐ దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ములుగు ఎస్సైగా పనిచేస్తున్న బండి రామకష్ణగౌడ్ మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

నేడు శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో కల్యాణ మహెూత్సవం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నాగ లింగేశ్వరస్వామి రెడ్డి గుడి దేవాలయంలో జరిగే కళ్యాణ మహెూత్సవానికి అందరూ హాజరు కావాలని నిర్వాహకులు రావుల సురేష్ తెలిపారు. నేడు కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా స్వామివారి కల్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా రెడ్డి గుడిని భారీగా ముస్తాబు చేసినట్లు తెలిపారు. కల్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

మృతుని కుటుంబానికి కానిస్టేబుల్ చేయూత

నవతెలంగాణ-గణపురం



గణపురం గ్రామానికి చెందిన మడూరి వరలక్ష్మి రాయమల్లు దంపతుల కు మారుడు మడూరి సారంగపాణి మృతిచెందగా ఆయన సంవత్సర కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్, సీసీస్, టాస్క్ ఫోర్స్ మారపల్లి ప్రభాకర్ చేయూతనందిం చారు. ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, గణపురం, అంబేద్కర్ సంగం మండల అధ్యక్షులు,శనిగరపు రాజేందర్, బి జె వై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్, అరెల్లి కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

కటకం అశోక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎజాస్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏఐసీసీ కార్యదర్శి, ఐటీ, పరి శ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ప్రియ శిష్యుడు మహాదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి,మహాదేవపూర్ టౌన్ యూ త్ అధ్యక్షులు నాయిమొద్దిన్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ సోహైల్, యూ త్ నాయకులు మొహ్మద్, మెహరాజ్, హాఖీం, రఫీ, అయూబ్, బబ్లూ, రాజన్న తదితరులు పాల్గొన్నారు. బొమ్మపూర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు రంజిత్‌రెడ్డి, నాయకులు దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మొక్కులు తీర్చుకున్న ముత్తాపూర్ గ్రామస్తులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీతక్క గెలవాలని గెలిస్తే కాలినడకన పాదరక్షలు లేకుండా వచ్చి మొక్కలు తీర్చుకుంటామని ముత్తాపూర్ గ్రామస్తులు తెలిపారు. ఆదివారం మీడియాతో ముత్తాపురం గ్రామ ఉపసర్పంచ్ దవగట్ల కష్ణ మాట్లాడుతూఎన్నికలకు ముందు సీతక్క గెలవాలని గెలిస్తే చెప్పులు లేకుండా కాలినడకన మేడారం వచ్చే మొక్కులు తీర్చుకుంటామని గ్రామస్తులు ముత్తాపూర్ గ్రామస్తులుముడుపు కట్టారు. దానిలో భాగంగా నేడు కాంగ్రెస్ గ్రామ కార్యకర్తలు సమ్మక్క సారలమ్మల మొక్కులు చెల్లించేందుకు పాదరక్షలు లేకుండా కాలినడకన బయలుదేరి మొక్కులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా ఇదే మాదిరిగా బుక్కులు చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తాపూర్ గ్రామస్తులు ప్రజాప్రతి నిధులు కాంగ్రెస్ మహిళలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.3లక్షల49వేల986 ఆదాయం

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం ఆదివారం సుమారు 20000మంది భక్తులు వచ్చి స్వామివార్లను దర్శించుకు న్నారు. వివిధ పూజలు అభిషే కాలు, కుంకుమార్చనలు ,కాలసర్పదోష పూజలలో 3లక్షల49వేల986 రూపాయల ఆదాయం వచ్చిందని ఈవోమహేష్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.